# చేయి చాచిన వెన్నెల




వై. శ్రీరాములు

"ఏం సారూ.... బాగున్నారా?"

అప్పటిదాకా మా అమ్మాయి శ్రీలక్ష్మితో సరదాగా మాట్లాడు తున్న నేను తలెత్తి చూసాను. ఈ కాలంలో కూడా ఇంత సంస్కారం ఎక్కడిదా? అనుకుంటూ...,

చాలీ చాలని ప్యాంటు, ఒకటీ, రెండు చోట్ల చిరుగుల తోటి షర్టు, వాటిని దాచాలనే ఆ పసితనం, తైలసంస్కారం లేకుండా నిర్లక్ష్యంగా అస్తవ్యస్తంగా వున్న జుట్టు, ఎంతటి కష్టాన్నయినా చేయక తప్పదనిపించే వాడి కళ్ళల్లో సంసిద్ధత, నవ్వుతున్నా అలసత్వం కొట్టొచ్చినట్లు కనబడే ఆ ముఖం చూస్తుంటే ఒక్కసారిగా పదిరోజుల కిందట జరిగిన ఒక సంఘటన గుర్తొచ్చి "ఆ!! నువ్వా మల్లేశూ..., బావున్నావా?" అంటూ వాడిభుజంపై చెయ్యి వేసాను..., ఆప్యాయంగా..,

ఆ మాత్రానికే ప్రపంచాన్ని జయించి నంతగా వాడి ముఖంలో ఆనందం...., నాకు మాత్రం పాపం..., అనిపించింది...,

2005 రామాకవితల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కవిత.

# అనగనగా....

**అ**నగనగా ఒక ప్రపంచం అంట
అందులో కొన్ని దేశాలంట
భారతదేశం ఒకటంట
అన్నీ ఒకసారి వేటకెళ్ళాయంట
కావలసినన్ని నీళ్ళు పుష్కలంగా దొరికాయంట
ఆంధ్రప్రదేశ్‌కి మాత్రం
ఎండమావులు దండిగా లభించాయంట
ఎండిపోయిన ఇసుక కనిపించిందంట
ఆంధ్రా ఆంధ్రా ఎందుకలా జరిగింది
అని ఆరాగా అడిగితే -
ప్రక్క రాష్ట్రం అడ్డొచ్చింది అని
ముఖం వేలాడేసి - జవాబు చెప్పింది.
నీ తెలివి ఏమైంది? అని
నిలదీసి అడిగితే -
రాజకీయ నాయకుల చేతిలో
ఇరుక్కుపోయింది - అని చెప్పింది.
నాయకా - నాయకా ఎందుకిలా చేశావ్
అని కరుగ్గా అడిగితే - చ
నా పొట్టకి ఆకలి ఎక్కువ అని
ఎకసెక్కగా నవ్వుతూ చెప్పాడు.
ఆకలీ ! ఆకలీ! నీకెందుకంత ఆబ?
అని దీనంగా అడిగితే -
బక్కచిక్కిన రైతులు నాకు ఒక్క పూట
కూడా తిండి పెట్టలేకపోయారు
నేనేం చేసేది అంది - గోడమీద పిల్లిలా!

**ముక్తాయింపు :** ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా వుండవలసిన ఆంధ్రా - నెంబరే లేకుండా పోయింది. ప్రజలారా! ఇప్పటికైనా కళ్ళు తెరవండి. నీళ్ళు మరల్చండి - దేశ సౌభాగ్యాన్ని నిలపండి.

**- కోలపల్లి ఈశ్వర్**

మల్లేశు ఆ రోజు ఆ సంఘటన జరిగిన తర్వాత కనబడలేదు. అదే విషయాన్ని అంత వివరంగా కాకున్నా "ఏం మల్లేశూ...., ఈ మధ్య కనబడటం లేదు" అన్నాను ఎంతో చనువుగా....,

"మరి...., మరి.... నా చుట్టూ ఉన్న నా కుటుంబ సభ్యులను గమనించి చెప్పాలా వద్దా అనిపించిందేమో..... ఏదో సంశయంగా నాకేసి తదేకంగా చూస్తూ.... ఇంతకు ముందు తిన్న వారి ప్లేట్లను తీసేస్తూ.., చేతిలో వున్న తడి బట్టతో టేబుల్‌ను శుభ్రపరుస్తూ...., మా వంకే దీనంగా చూస్తున్న మల్లేశు తీరు నాకు "ఏ తల్లి కన్నబిడ్డో" అనిపించింది జాలిగా....., ఇంతలో...... ఇవన్నీ గమనిస్తున్న మా శ్రీలక్ష్మి....., "ఎవరు నాన్నా"....!! అంటూ అడిగింది.

అతను అని చెప్పబోయేంతలో....., సర్వర్ రావడం....., "ఏం కావాలి సర్" అని అడగటం...,అప్పటిదాకా మెనూ కార్డును తిరగేస్తున్న నా కొడుకు భాను ఆర్డరివ్వడం...., అవి విని అన్నెందుకు ఎలాగూ ఇంటికే వెళుతున్నాం కదా....!! అంటూ నా భార్య కొన్ని ఐటమ్స్ తగ్గించడం

నాకు నా కుటుంబంతోపాటు ఏ వారానికో, ఏ పదిరోజు లకో ఇక్కడికి రావడం అలవాటే..., ఈ మధ్య ఎపుడూ ఇక్కడే వుండే లాంటివి ఎపుడూ అలవాటే అయినా వెంట వెంటనే జరిగిపోయాయి. ఇలాంటపుడే అనిపిస్తుంది. కుటుంబంతో పాటు ఏదో మార్పు అంటూ వేరే చోటుకు వెడతామే కానీ...., స్థలం మారినంత మాత్రాన ఎవరి ఆలోచనల్లోనూ మార్పు రాదు కదా !!! అని....,

మా మధ్య ఆ కాస్సేపటిలో ఎన్నో సంఘటనలు, ఎన్నో ఆలోచనలు జరుగుతున్నా అవన్నీ గమనించని మా శ్రీలక్ష్మి "నాన్నా అతనెవరు" అంటూ మళ్లీ అడిగింది....

చేస్తున్నది సర్వర్ ఉద్యోగమయినా అతను అంటున్న మా శ్రీలక్ష్మి సంస్కారానికి సంతోషపడుతూ.... అసలు రెండుసార్లు వేరెవర్ని అడిగించుకోవడం, నేను వేరొకర్ని రెండోసారి అడగటం అలవాటు లేని నేను ఈ విషయం చెప్పడం వీళ్ళకు అవసరమా? అని ఒక్కసారి ఆలోచించి....., సర్వర్ ఆర్డర్ ఇచ్చినంత వరకు ఆగి.... నా కూతురు శ్రీ లక్ష్మి వైపుకు చూస్తూ...., చెప్పడం ఆరంభించాను.

"ఇంతకు ముందు ఈ మల్లేశు ఒక నాన్‌వెజ్ హోటల్లో పని చేసేవాడు. ఒకరోజు అదే అదే నా మిత్రుడు వేరే దేశం వెళ్ళే సందర్భంగా మా స్నేహితులందరికీ పార్టీ ఇచ్చాడు. "ఆ....., ఆరోజు నువ్వు చాలా ఆలస్యంగా వచ్చావు" ఆ రోజేనా? అంటూ అడిగింది శ్రీ లక్ష్మి...., సాధారణంగా పిల్లలు అంతే...., వారికి తెలియబోయే విషయం ఎంతో కరక్టుగా వుండా లనే వారి వుద్దేశ్యం.... అయినా వెంటనే నేను కలియజేసుకుని.....,

"శ్రీలక్ష్మి....!! నువ్వు చెప్పేది విను..., అంటూ ఆ తర్వాత మా స్నేహితునికి ఇస్తున్న కాఫీ తీరులో కాస్త తేడా వచ్చి వొలికి అతని షర్టుమీద పడటం...,అతను అదే భాస్కర్ మల్లేశు చెంప చెళ్ళు మనిపించడం జరిగింది... ఆ పిల్లవాడిచెంపపై వాడిగాపడ్డ ఆవేళ్లగుర్తులు.. కొలిమిలో ఎర్రగా కాలిన ఇనుపచువ్వల్లా అవుపించాయి. ఒకవైపు ఆ బాధకు కన్నీళ్ళు ధారగా కారుతుంటే పాపం నోట మాట రాక నిశ్చేస్టుడై నిలబడిపోయాడు. అది వినగానే "అయ్యో పాపం... నువ్వడగాల్సింది నాన్నా..., ఎందుకలా కొట్టావని....," అంది అమాయకంగా....,


మధ్యలో అలా మాట్లాడటం నాకు ఇష్టం లేకున్నా తనదీ పసితనమేగా...., బతుకు విధానంలో మార్పులున్నా స్పందించే హృదయంలో మాత్రం ఏ మాత్రం మార్పుండదని మరోసారి రుజువయ్యింది మా శ్రీలక్ష్మి బాధను చూస్తుంటే...., అయినా ముందు "నువ్వు వినమ్మా..., అన్నాను కాస్త చికాగ్గా ముఖం పెట్టి....,

నా చిరాకు ముఖం తనకు కాస్త కంగారు పెట్టిందేమో...., "సరే నాన్నా...., ఇంకేం మాట్లాడనులే...," అంది బుంగ మూతితో...., శ్రీ లక్ష్మి....,

మొదట ఈ విషయంపై శ్రీలక్ష్మి మాత్రమే శ్రద్ధ కనబరచినా చెపుతున్న కొద్దీ ఈ విషయంపై నా భార్య, కొడుకు కూడా వినడం మొదలు పెట్టారు. వారిని గమనిస్తూ..., నేను మళ్లీ చెప్పడం ఆరంభించాను...., ఆ తర్వాత జరిగిన చర్య నాతో పాటు అక్కడున్న మిత్రులందరినీ మౌనంలోకి పంపింది. అప్పటి దాకా ఎంతో సందడిగా మాట్లాడుకుంటున్న మేము ఒకరికొకరు ఏం మాట్లాడాలో తెలియని స్థితిలోకి వచ్చాం. నాకు మాత్రం కన్నీళ్లతో నిలబడ్డ మల్లేశు ఒక్కడే కనిపిస్తున్నాడు.

నిజానికి ఆ పిల్లవాడు మాకు చాలా రోజులుగా తెలుసు...., మేం ఎప్పుడు వెళ్లినా నవ్వు ముఖంతో మాకేం కావాలో అడిగి ఆలస్యం చేయకుండా తెచ్చిస్తూ వుంటాడు. ప్రతి సారి ఎంతో కొంత చేతిలో వుంచుతున్నా, ఒక్కో రోజు మల్లేశుకు ఇవ్వడానికి చిల్లర కూడా మిగలదు. అలాంటప్పుడు కూడా "ఏం పర్లేదు సర్....," అంటూ అదే నవ్వుతో మమ్మల్ని పంపడం నిజంగా మల్లేశు దగ్గరున్న గొప్ప గుణం. మమ్మల్ని చూస్తే చాలు ఆ పిల్లవాడిలో కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. మాలో మేం జోక్స్ వేసుకుంటూ నవ్వుకుంటూంటే మా నవ్వులకు అర్థం తెలియకున్నా, కేవలం మా నవ్వుల్ని మాత్రం దూరం నుండి గమనిస్తూ తను నవ్వుకుంటూ మాలో తానొకడిగా వున్నట్లు భావిస్తుంటాడు. అలాంటి ఆ పిల్లవాడిని కొట్టడానికి మా మిత్రుడికి చేతులెలా వచ్చాయో అర్థం కావడం లేదు. నా మనసంతా ఎంతో కలచివేసింది.

చేసిన తప్పు ఒప్పుకోకున్నా ఫర్వాలేదు. అలాకాకుండా తను చేసిన పనిని సమర్థించుకుంటున్నాడు మా మిత్రుడనే దౌర్భా గ్యుడు. అప్పటికి ఆ పిల్లవాడు చేయరాని తప్పేదో చేసినట్లు అందరికి వివరిస్తు న్నాడు. కూల్‌డ్రింక్స్‌కు ఇచ్చిన డబ్బులో రెండు ౦ా పా య ౦ లు తక్కువిచ్చాడని,మోసం చేసాడని, దొంగ నా కొ......, అంటూ గట్టిగా ఒక పశువులా అరుస్తు న్నాడు. కానీ మేమెవ రం వినడం లేదు.... జరిగిన చర్య అతనిపై అసహ్యానికి గురి చేసిందనేది వాస్తవం మా అసహనానికి మౌనమే నిదర్శనం.



పల్నాడు రచయితల సంఘం ఆధ్వర్యంలో పిడుగురాళ్ళ వాసవి కళ్యాణమండపంలో నూతలపాటి వెంకటరత్న శర్మ రచించిన 'శిశిరసంకేతం' కవితా సంపుటి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత కె. శివారెడ్డి పుస్తకాన్ని ఆవిష్క రించారు. చిత్రంలో డా॥బీరం సుందరరావు, ఎమ్.కె. సుగంబాబు తదితరులు ఉన్నారు.

ఇంత చేసినా తాను చేసింది తప్పు కాదనేది మా మిత్రుని అభిప్రాయం. మాలో ఒకరు వినీ విననట్లు, మరొకరు దృశ్యాన్ని చూసీ చూడనట్లున్నా జరిగిన విషయం అందర్నీ ఆలోచింపచేస్తున్నది నిజం.

"నేను చేసింది కరక్టే...," మత్తులో అంటున్నాడు. తనకు తానే గిల్టీగా ఫీలవుతూ అందరి దగ్గరా సర్టిఫికెట్ కోసం ప్రయత్నిస్తున్నాడు. అయినా అందరి దగ్గరా మౌనమే సమాధానం. గుచ్చి గుచ్చి ఒక్కొక్కర్నే తాను చేసిన పని తప్పు కాదనిపించాలనే వాడి ప్రయత్నం. తన పని సరైనదనే గంభీరోపన్యాసం. చివరికి ఒకరేమో తలవూపుతున్నారు. ఒకరేమో..., ఏమీ జరగలేదనుకో అంటూ అనునయిస్తున్నారు...., వారి మనసుల్లో తప్పని తెలుస్తున్నా..., ఆ దౌర్భాగ్యుడి సహాయంతో బ్యాంకు లోన్‌లు పొందినవారు, వడ్డీకి డబ్బు ఇస్తే తీసుకున్నందుకు ఆ హృదయాన్ని ఎక్కడ కోల్పోతామోననే భయం.

ఇక మిగిలింది నేనొక్కడ్నే.... నేను సాయం పొందినా, పొందకున్నా వాస్తవాన్ని మాత్రమే చెప్పగలనని వాడికి తెలుసు అందుకే నన్ను కూడా బలవంతంగానైనా మెప్పించాలనే ప్రయత్నం చేస్తూనే వున్నాడు. ఇక నా వల్ల కావడం లేదు తట్టుకోవడం. మౌనం కూడా మనిషిని బాధిస్తుందనడానికి ఈ సంఘటన చాలు. నా అనుభవాలే సజీవ వుదాహరణం. నాలో సహనం నశించింది. నా నుంచి సమాధాన మొచ్చింది. మాటలు పెదాల మధ్య నుంచి రాలేదు గుండెలోంచి వచ్చాయి. "ఆ పిల్లవాని స్థానంలో నీ కొడుకునో..., కూతురునో..., ఊహించు" అన్నాను. అంతే...., నిశ్శబ్దం..., ఆ మాటలు విన్న నా కూతురు చెయ్యి ఎంతో నమ్మకంగా... నిశ్చింతగా నా చేతిపై పడటం నేను గమనించాను... నా ప్రవర్తన సరైనదేనని పించి....., కాస్సేపాగినా ఆ తర్వాత క్షణం నిలబడలేదు మేమెవరం... ఎవరికి వాళ్ళు వెళ్ళిపోయాం. మా మిత్రుడనే దౌర్భాగ్యుడు ఆ రోజునుంచి నా నుండి దూరంగా వుంటున్నాడు... తారసబడ్డా చూసీ చూడనట్టు వెళుతూ ఇంకా దగ్గరగా ఎదురైతే ఓ పిచ్చి నవ్వు నవ్వుతూ...., తప్పుకుంటున్నాడు. వాడి ముఖం


చూసినపుడల్లా ప్రతిసారి ఆ పిల్లవాడి వాడిన, కన్నీళ్ళతో నిండిన ముఖమే గుర్తొస్తోంది మరి. ఆ పిల్లవాడి పేదరికం నా ముందు అమాయకంగా చేతులు చాస్తోంది. సల సల కాగుతూ నా ముఖం మీద ఎవరో చెల్లున కొడుతున్న ఆ పిల్లవాడి కన్నీళ్లే....,ఎంతో ప్రాణస్నేహితుడైనా తాను చేసినపని నాకు నచ్చకపోవడంతోనేమో.., దూరంగా వున్నా, దూరంగా వున్నట్లు లేదు.

ఇలాంటి సంఘటనలు మనం ఎపుడో సారి, ఎక్కడో ఒకచోట చూస్తూనే వుంటాం. మామూలుగా మనం ఉపాహారమో ఏదైనా తిన్న తర్వాత మన చేతుల్ని పాత్రల్లో కడిగిన తర్వాత మన టేబుల్ ముందు ప్రత్యక్షమవుతాడు ఓ బుడత. మలినాల్ని తీసేసే చిన్న చిన్న చేతులతో వాడో ఉడుత. జిడ్డోడుతున్న వాడి ముఖం ఒక సముద్రమై చెమటలు కారుతున్న శరీరం ఒక జలపాతమై నీళ్ళలో నాని, నాని, పొరలు పొరలుగా చర్మం లేచిపోతూ, శరీరం నుండి వీడిపోతూ వేళ్ళమధ్య తెల్లగా పాచిపోయిన చేతులతో ఒక చేత్తో మన ఎంగిలి పాత్రలు గ్లాసులు తీస్తుంటే ఒకచేత్తో టేబుల్ శుభ్రం చేస్తుంటే మన చేతులు అప్రయత్నంగా అతన్నే చూస్తుంటాయి. అతను చేసే పనిని మన కళ్ళు గమనిస్తుంటాయి. ఉన్నట్లుండి మనం ఆ పాత్రల్లో చేతులు కడిగిన నీళ్లో, మనం గ్లాసుల్లో పూర్తిగా తాగని నీళ్ళో మనమీద చిందితే కొందరు పొరపాటుగా చిందాయని అను కుని సర్దుకుంటారు కొందరు, అస హ్యంగా, అసహనంగా కోపంగా చూస్తారు కొందరు..., కోపంగా నోటికొచ్చినట్లు తిట్టుకుంటారు మరికొందరు..., ఆ పిల్లవాడి చెంప చెళ్ళుమనిపిస్తారు కొం దరు... ఉలిక్కిబడ్డ ఆ పిల్ల వాని చెంపలపై అయిదు వేళ్ళు గుర్తులు ఎర్రగా మందు తాయి. పెదాలు వణుకుతుంటే ఆ కళ్ళల్లోంచి నీళ్లు జలజలా రాలుతాయి. ఆ పిల్లవాడు ఏ తల్లి కన్నబిడ్డో కదా....!! కనులు తెరచి లోకాన్ని చూడలేని తెల్లటి నెత్తుటి గుడ్డో కదా..!!! అని పించకమానదు...,

అనాదిగా అన్నిచోట్లా చూస్తున్నాం..., కళ్ళముందు కదిలే వాస్తవ దృశ్యం కాస్త ఆర్థికంగా వున్నతంగా వుంటే ఆ ఇళ్లల్లో పని చేయడానికి పల్లెనుంచో, ఏ మురికివాడ నుండో, పనిపిల్లనో పిల్లాడినో తీసుకు వస్తారు. ఆ పిల్లలు ఖచ్చితంగా తెల్లారకనే నిద్ర లేస్తారు. చీపుర్లై అన్ని పనులు చేస్తుంటారు. పగలంతా శ్రమించి చివరకు ఎపుడో యజమానులు భోజనం చేసిన తర్వాత మిగిలిన ఉపాహారం తింటారు. రాత్రి అందరికీ పక్కలు పరిచి అలుపెరగని మానవ మాంసపు దేహాలతో వున్న దేవుళ్ళవుతారు. చివరకు ఎక్కడో ఏమూలో, ఏ పంచనో., వంచించే ప్రపంచపు అంచునో...., చిగురాకై కొంచెంగా పడుకుంటారు. చిన్న అలికిడి అయినా సరే నిట్టనిలువునా లేచేట్టు తయారయి వుంటాయి ఆ శరీరాలు ఆయు ధాలై..., రాత్రి గస్తీపని కూడా నిర్వహిస్తుంటారు. నిరంతర నిమిషాలై.... ఇంతచేసినా హటాత్తుగా ఆ బంగ్లాలో ఓ వస్తువు కనిపించకపోతే వెంటనే ఆ పాపవైపో, బాబువైపో చూస్తారు అనుమానంగా....కారుకూతలతో తిడతారు. కొందరు చెంప చెళ్ళుమనిపించి పోలీసులకు అప్ప గిస్తారు. చేయని తప్పుకు శిక్షను అనుభవిస్తారు. పెదాలు వణుకుతూంటే కళ్లల్లో కన్నీళ్లు నిండుతాయి. ఆ కన్నీళ్ళకు విలువలేదు. ఆ పిల్లవాడు ఏ తల్లి కన్నబిడ్డో కదా...,!! కళ్ళు పూర్తిగా తెరచి ఈ లోకాన్ని చూడలేని ఏ నెత్తుటి గుడ్డో కదా!! పాపం ఈ లోకంలో బాల కార్మికుల శరీరం ఒక కర్మాగారం కలతలతో నిండిన కారాగారం. శిశిరంతో శిలువ వేసిన శిరస్సు కలల కలువలు మొలవని సరస్సు...,

ఒక్కటి మాత్రం నిజం.. ఏ పిల్లలయినా పనులు చేస్తున్నా, పిడకలు చేస్తున్నా, పల్లెలోనో, పట్నంలోనో వెట్టిచాకిరి చేస్తున్నా, ముంబాయి లాడ్జిలో బాయ్‌గా, బెంగుళూరు హోటల్‌లో క్లీనర్‌గా, హైదరాబాద్‌లో చాయ్ హోటల్‌లో సర్వర్‌గానో, అనంతపురంలో కాఫీ బార్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అన్ని పనులు తానై చేస్తున్నా, ఏ వూరి బస్టాండ్‌లోనైనా బస్సులో వెళ్లి... నీళ్ళు, సోడాలు, కూల్‌డ్రింక్స్ అమ్ముతున్నా, ఏ రైలు బోగీలలో చెత్తను ఊడుస్తూ చెయ్యి చాచినా ఎక్కడయినా ఎప్పుడైనా, చింపిరి జుత్తుతో, చిరిగిన బట్టలతో శరీరంపై చెమట పట్టి మురికిగా కనిపించినా...., నీకు తోచింది ఇవ్వకున్నా పర్వాలేదు., ఒక చిరునవ్వు ఇస్తే వాళ్ళు పడ్డ కష్టం అంతా మరిచిపోతారు. ఒక్కసారి ఆ పిల్లల స్థానంలో మన పిల్లల్ని ఊహించుకోండి. ఒళ్ళు జలదరిస్తుంది. వెన్నెముక వణుకుతుంది. అవును వాళ్ళూ ఒక కన్న తల్లి బిడ్డలే.... ఆర్థిక అసమానతల తుఫానుకు ముక్కలయిన వారి కుటుంబానికి వారిని వారి పిల్లల్ని ఎలా చూడాలనుకుంటున్నారో తెలియని పరిస్థితి వారిది. ఒక్కసారి గమనించండి మనం కుటుంబపరంగా హోటల్‌కు వెళ్ళినపుడు టేబుల్ శుభ్రపరిచే పిల్లవాడు మనవైపే తదేకంగా చూస్తుంటాడు.

మనకు మన పిల్లలకు తనకు వున్న వ్యత్యాసాన్ని ఓ మూలకానుకొని చూపిస్తుంటాడు మౌనబుషిలా.. మనం మనవాళ్ళతో కలిసి కబుర్లతో నవ్వుతూ వుంటే తాదాత్మ్యం చెందుతూ అన్నీ మరిచి ఎండా, గాలీ, వానా, ఏమీ లెక్కచేయని మౌనబుషిలా వుంటాడు. మనల్ని మన దృశ్యాల్ని రంగు రుచి వాసనతో, రెప్పల కుంచె లతో చిత్రీకరిస్తుంటాడు. అపుడు అక్కడ నాకు మాత్రం మనమంతా పిల్లల



భవిష్యత్ ప్రపంచాన్ని విస్మరించి మోసం చేస్తున్నా మన్న భావన...!!

చిరుప్రాయంలోనే అనమానతలతో బాల్యాన్ని భయంకరంగా చీల్చి అన్ని పనుల్లో వారి శరీరాల్ని కాల్చుతున్న ఆవేదన...!! రాగాల తీగలై సాగే సమయంలో మూగవోయిన గొంతు మౌన ఆక్రందన..,ఇది నాకు ఊహ తెలిసినప్పటి నుండి నేను అనుభవిస్తున్న ఓ యమయాతన.,!!

అంటూ ముగించి దాదాపు నా బాధ నంతా చెప్పుకోవడంలో చాలావరకు మావాళ్లను మరిచి పోయాననే చెప్పాలి. కానీ నాకన్నా ఎంతో ఆశక్తితో విన్న నా కటుంబసభ్యులు కాస్సేపు శిలా ప్రతిమల్లా నా వైపు చూస్తుండి పోయారు. ముందుగా నా కూతురు తేరు కొని....,

"మరి వీళ్ళందరినీ ఎవరు కాపాడ తారు నాన్నా...," అడిగింది అమాయకంగా.....

"అందరినీ కాపాడటం ఎవరివల్లా కాదమ్మా..., కాకుంటే మనకు వీలయినంతలో కాస్త అభిమానంతో పలకరించి.., మనకు తోచిన సహాయం చేస్తూంటే అదే సహాయం" అన్నాను తనచేతిని నా చేతిలోకి తీసుకుంటూ..,

అలాగే ఒక్క పిల్లల్నే కాదు పేదరికాన్నే ప్రేమిద్దాం. అనాధ అభాగ్య జీవులయిన చిన్నారుల్ని ఇంకా అమితంగా ఆదరిద్దాం. పిల్లల్ని మన ఆప్యాయ తలకి చల్లని అనుభూతులుగా ఉంచుకుందాం. పిల్లల్ని ప్రేమిస్తే వారు ప్రపంచాన్నే ప్రేమిస్తారు. ఎలాంటి యుద్ధమయినా, నిరాశయినా, నిరాదర ణయినా, దేన్నయినా గెలుచుకోవాలంటే ఒక్క ప్రేమ వల్లే సాధ్యం. రెండు కన్నులు చూసేది ఒకే ఒక చూపు, ప్రేమ కావాలంటే చూడు పిల్లల వైపు...,

అంటూ బిల్లు చెల్లించి మా వాళ్ళతో పాటు బయటకు కదిలాను. అంతలో మల్లేశు చేతిలో మరో పదిరూపాయలు చిరునవ్వుతో ఇస్తున్న మా కొడుకును చూసాను. మరింత ప్రేమగా నా భార్య మల్లేశు తలపై చెయ్యి వేయడం చూసాను. నా మాటలు వాళ్ళకు అర్ధమయినందుకు సంతోషించాను. నా దారిలో నా ఆశయంలో నాతో పాటు కదులుతున్న ఆ నా కుటుంబంతో ప్రేమకు విలువను సాధించాననే గర్వంతో...., మల్లేశుకు వెళ్ళొస్తానని చెప్పి మరీ కదిలాను నిశ్చింతగా....,

నక్షత్రాలన్నీ ఆకాశంలో సమానంగా వుండటం గమనించాను.

**నాటివి - నేటికోసం**

**పాక్కులూరి సుబ్బారావు**

# జ్ఞానమార్గం

భగవంతుడే ఆత్మ, ఆత్మే భగవంతుడు. అతడు లేనిది ఏ పరమాణువు లేదు. ఏది అణువో అది భగవంతుడే. కోట్లకొద్ది నోళ్ళతో అతడు భుజిస్తాడు. కోట్లకొద్దీ చేతులతో అతడు పనిచేస్తాడు. కోట్లకొద్ది మనస్సులతో ఆలోచిస్తున్నాడు. అట్లాంటి భగవంతుడు నేనే. ఈ విశ్వకర్మ అంతా నేనే. ఇక నేను నిష్ప్రయుడను ఎట్లా అవుతాను? నిజమయిన ఇట్లాంటి జ్ఞానిలో మిగిలి ఉన్నవాడు భగవంతుడే. ఈ సందర్భంలో ఉపనిషత్తులు వివరించిన ఒక చిన్న కథ జ్ఞాపకం వస్తుంది.

ఒక చెట్టుపై రెండు పక్షులు ఉంటాయి. ఒకటి పై కొమ్మమీద. రెండవది క్రింది కొమ్మమీద ఉంటాయి. పై నున్న పక్షి గంభీరంగా ప్రశాంతగా మౌనంగా స్వీయ ప్రభావంలో నిమగ్నమై ఉంటుంది. క్రింది పక్షి చెట్టుపై ఉండే తీయని పండ్లను, చేదు పండ్లను తింటూ ఆ కొమ్మపైకి, ఈ కొమ్మపైకి ఎగురుతూ ఉంటుంది. ఒకసారి చేదుపండు తిని విసుగు చెంది పై పక్షిని చూస్తూ బంగారు ఈకలున్న ఆ అద్భుతపక్షి నావలె ఏవీ తినక, సుఖ,కష్ట అనుభూతులేవీ పొందక తనలో తానే ప్రశాంతంగా ఆత్మస్థంగా ఉన్నది. ఆ స్థితి నాకు రావాలని ప్రయత్నం చేస్తుంది. వెంటనే అందతా మరిచి ఫలభక్షణం చేస్తుంది. తిరిగి కొంతసేపటికి ఇంకా ఎక్కువ చేదు పండును తింటుంది. తిరిగి ఎక్కువ దుఃఖాన్ని పొంది పైకి చూచి పై కొమ్మకు ఎగురుతుంది. ఇట్లానే పైకి - ఇంకా పైకి - చివరకు - ఆ పక్షిని సమీపిస్తుంది. అప్పుడా పక్షి రెక్కల కాంతి దీనిపై ప్రసరించగానే ఇది ప్రకాశిస్తున్నట్లు తెలుసుకుంటుంది. తాను కరిగిపోతున్నట్లు అనిపిస్తుంది. ఇంకా దగ్గరకు వస్తుంటే ఇంకా కరిగిపోతుంది. పూర్తిగా కరుగుతుంది. ఈ మార్పును అది తెలుసుకుంటుంది. క్రిందిపక్షి ప్రత్యేకంగా రూపాన్ని ధరించి ఉన్నా అది పై పక్షి యొక్క నీడనే. నిజానికి తానెప్పుడూ పై పక్షే. ఈ చేదుపండ్లు తీపిపండ్లు తినడము వట్టి భ్రమే సుమా! మొదటి నుండి నిజమయిన పక్షి గంభీరంగా, ప్రశాంతంగా మౌనంగా సుఖదుఃఖాతీతమై పై కొమ్మమీదనే ఉంటుంది. పై పక్షి భగవంతుడు, క్రింది పక్షి జీవుడు. వృక్షం విశ్వం, పండ్లు విషయాలు, జీవుడికి విషయాస్వాదనంలో ఒక్కొక్కప్పుడు బలమైన దెబ్బ తగులుతుంది. అప్పుడు జీవుడు భగవంతుని వైపు పరుగిడుతాడు. అప్పుడు భగవంతుడినుంచి ఒక కాంతి కిరణం జీవుడిపై ప్రసరిస్తుంది. అప్పుడు అతనికి ఈ ప్రపంచం ఒక నిస్సార మిథ్యా దృశ్యమని అవగతం అవుతుంది. కాని ఇంద్రియాలు మళ్ళీ క్రిందకు లాగుతాయి. మళ్ళీ చేదుపండ్లు తింటాడు. విసుగు చెందుతాడు. మళ్ళీ పైకి పోతాడు. ఇట్లా పైకి క్రిందకు, క్రిందకు పైకి పోతూ భగవంతుని సమీపించి అతనితో ఐక్యాన్ని సాధిస్తాడు. అప్పుడు తానే సర్వాన్ని అంటాడు. ఈ ప్రపంచానికి ప్రాణాన్ని నేనే అంటాడు. సూర్యచంద్రులు, నక్షత్రాలు, గ్రహాలు వీటన్నిటికి కాంతినిచ్చేది నేనే అంటాడు. వేదవాఙ్మయాలన్నీ నా అనంతైశ్వర్యాన్ని సూచించే స్వల్పచిత్ర పటాల వంటివి అంటాడు. ప్రాణాలకి ప్రాణాన్ని, ఆత్మలకు ఆత్మను నేనే. నీవూ నేనే, సర్వమూ నేనే. ఉన్నది నేనొక్కడినే. నేను అఖండుడిని, అనంతుడిని సర్వమయుడిని, శుద్ధుడను, ముక్తుడను, సర్వ స్వతంత్రుడిని జగత్తు నా స్వప్నం. అని జ్ఞాని ధీరతతో అంటాడు.